

పెద్ద చెరువులో చేప పిల్లలను పోస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## స్వరాష్ట్రంలోనే మత్స్యకారులకు గుర్తింపు

దంతాలపల్లి, అక్టోబర్ 6: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మత్స్యకారులకు గుర్తింపు వచ్చిందని, వారి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో పెద్ద చెరువులో 76వేల చేప పిల్లలను పోశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముదిరాజ్‌లు అభివృద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు రమేశ్, విష్ణు, ఉపసర్పంచ్ సత్తెమ్మ, పంచాయతీ కార్యదర్శి సృజన, మల్లయ్య, వీరస్వామి, నిరంజన్, యాకయ్య, వెంకన్న, నర్సయ్య, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సభను విజయవంతం చేయాలి

దంతాలపల్లి, అక్టోబర్ 6: ముదిరాజ్‌ల హక్కుల కోసం ఈ నెల 8న సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దంతాలపల్లి ముదిరాజ్ కులపెద్ద రొయ్యల సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రొయ్యల రమేశ్, సందీప్, నెహ్రూ, ప్రవీణ్, సోమలక్ష్మి, పుల్లమ్మ పాల్గొన్నారు.

## గొర్రెల యూనిట్ల పంపిణీ

ఇనుగుర్తి, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని అర్హులకు శుక్రవారం సర్పంచ్ దార్ల రామ్మూర్తి 6 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. వారిలో నర్సింగ మల్లయ్య, శీలల ఉప్పలయ్య, కొమ్మనబోయిన కొమురయ్య, బోళ్ల మహేశ్, ఆవుల వీరన్న, బారి జంపయ్య ఉన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. కులవృత్తులను గుర్తించి గొర్రెల యూనిట్లు అందించి జీవనోపాధి కల్పించిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఉపసర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న పాల్గొన్నారు.



గొర్రెలు అందజేస్తున్న సర్పంచ్ రామ్మూర్తి

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

గార్ల, అక్టోబర్ 6: డోర్నకల్‌లో బాలికపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీపీఎం, ఐద్వా సంఘాల సభ్యులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, సర్పంచ్ బన్సీలాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌లో బాలికపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని మండల కేంద్రంలో మసీదు సెంటర్‌లో శుక్రవారం వామపక్షాల నాయకులు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు శెట్టి వెంకన్న, కందునూరి కవిత, యల్లావుల హరికృష్ణ, ఉప్పెనపల్లి శ్రీనివాస్, విజయ్ కాంత్, కాలా సుమీర్‌జైన్, రాంబాబు, ఉపేందర్ పాల్గొన్నారు.



గార్ల: రాస్తారోకో చేస్తున్న సీపీఎం, ఐద్వా నాయకులు

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ఆర్థికాభివృద్ధి




సమావేశంలో మాట్లాడుతున్న డీఏవో ఛత్రూనాయక్

గంగారం, అక్టోబర్ 6: రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందాలంటే రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని తద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీలతో ఆర్థికంగా ఎదగవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రూనాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిలో 'నీతి అయోగ్'లో భాగంగా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఏవో మాట్లాడుతూ.. ప్రతి గ్రామం నుంచి రైతు సంఘాల్లో సభ్యత్వం తీసుకోవాలని, ప్రతి రైతు ఉత్పత్తిదారుల సంఘంలో అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకొని రిజిష్టన్ చేసుకోవాలన్నారు. ఈనెల 12 నాటికి హక్కు పత్రం, పాన్, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు (జిరాక్స్) తీసుకొని క్లస్టర్ ఏఈవోలకు అందించాలనారు. అనంతరం కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త మాలతి మాట్లాడారు. పంట మార్పిడితో అధిక దిగుబడులు వస్తాయని, మక్కజొన్న పంటకు బాదులు ఆముదం పంట వేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు లక్ష్మీనారాయణ, ఎంపీపీ సరోజన, ఎంపీడీఓ అపర్ణ, తహసీల్దార్ రాములు, వైస్ ఎంపీపీ వీరభద్ర, ఉమ్మడి మండల ఏవో ఉదయ్, ఏఈవో ముణిప్రసాద్, కిశోర్, ధరనీశ్ పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ఎన్ఆర్ఐ ఆర్థిక సాయం

### రజనీకుమార్‌ను అభినందించిన గ్రామస్తులు



ఉపాధ్యాయుడితో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ రజనీకుమార్

కురవి(సీరోలు), అక్టోబర్ 6: సీరోలు మండలం కొత్తూరు(సీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యానాల రజనీకుమార్ శుక్రవారం సందర్శించారు. హెచ్ఎం ఇస్లావత్ లచ్చిరాంను పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పాఠశాలలో కోతుల సమస్య ఉన్నదని, పిల్లలను ఇబ్బందులు పెడుతున్నాయని తెలుపడంతో వెంటనే రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ డబ్బుతో కిటికీలకు గ్రిల్స్ వేయించాలని సూచించారు. అదేవిధంగా మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించడంతో పాటు పాఠశాలలో స్టేజీ లేనందున త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రజనీ కుమార్ మాట్లాడుతూ.. పిల్లలకు మంచి విద్యాభ్యాసం అందించాలని, క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. దీంతో గ్రామస్తులు రజనీకుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చిప్పరపల్లి వెంకన్న, సూడి ఉప్పయ్య, మలిశెట్టి వేణు, కత్తి వినయ్, రాయభారపు వినయ్, చిప్పరపల్లి సురేశ్, రాయభారపు నాగయ్య, కోప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాధితులకు ఉషాదయాకర్‌రావు పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల, అక్టోబర్ 6: కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి జనగామ ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులు మేడ చిరంజీవి, ఇంటి మల్లారెడ్డిని ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మంత్రిని దూషించడం తగదని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా ? అని మండిపడ్డారు. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రశాంతగా ఉందని, రెచ్చగొట్టి అల్లర్లను ప్రేరేపించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, కొల్లూరు సోమయ్య, పీఏ సీఎస్ డైరెక్టర్ కొత్త జలేందర్‌రెడ్డి, గడ్డం రాజు, మేడ విద్యా సాగర్, ఎం నర్సింహ, పల్లెర్ల నవీన్, మేడ దయాకర్, మేడ సోమ నర్సయ్య, ఎన్నం చంద్రమౌళి పాల్గొన్నారు.

### అడవికి కోతుల తరలింపు

అడవులు అంతరించి పోతుండండతో జనావాసాలకు కోతులు వస్తున్నాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో కోతులను పట్టి అడవులకు తరలిస్తుండగా శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోతులు గ్రామాల్లో అధిక సంఖ్యలో ఉండడం వల్ల అనేక రకాలుగా జనం నష్టపోతున్నారన్నారు. కోతులను పట్టి అడవుల్లో వదిలివేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఏల సుందర్‌ను అభినందించారు. దీంతో ప్రజలకు కోతుల బెడద తప్పుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు పెంపుపై

## కలెక్టర్ శశాంకకు ఎన్నికల ప్రధానాధికారి ప్రశంస

మహబూబాబాద్, అక్టోబర్ 6: ఓటు నమోదు పెంపుపై మహబూబాబాద్ కలెక్టర్ శశాంకను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా యువత ఓటు నమోదుపై సమీక్షించిన ఆయన ప్రత్యేకంగా కలెక్టర్ శశాంకను అభినందించారు. ప్రభుత్వం యువత ఓటు నమోదు పెంపు కోసం అమలు చేస్తున్న స్వీప్ కార్యక్రమాన్ని బేస్ చేసుకొని నమోదు శాతాన్ని పంచడంలో సఫలీకృతులయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక బ్రాండ్ అంబాసిడర్‌గా యూరప్‌లో ఎత్తయిన ఎల్బ్రస్‌ను అధిరోహించిన 18 ఏళ్ల యువకుడు భూక్యా యశ్వంత్‌ను నియమించారు. దీంతో యువత తమ ఓటు హక్కుపై ఏకాగ్రత పెట్టి ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, గతంలో యువత (18 ఏళ్ల వయసు) ఓట్లు జిల్లా వ్యాప్తంగా 4,889 ఉండగా, స్వీప్ కార్యక్రమం ద్వారా వివిధ కాలేజీలు, వసతి గృహాల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన నిర్వహించి 15,803 మంది ఓటర్లుగా చేసి సత్ఫలితాలను సాధించారు. కలెక్టర్ శశాంక ఓటు హక్కు నమోదుకు స్వీప్ కార్యక్రమంతో యువత ఓటు హక్కు కల్పించేందుకు చొరవ చూపి నమోదు శాతాన్ని పెంచారు. దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కలెక్టర్ శశాంకను ప్రశంసించారు.

## శాంతి భద్రతలపై అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ వెంకటేశ్వరబాబు

పెద్దవంగర, అక్టోబర్6: గ్రామాల్లో శాంతిభద్రతల నిర్వహణపై పోలీసుశాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పోలీసులు అంకితభావంతో పని చేసి మెరుగైన సేవలు అందించాలని డీఎస్పీ జీ వెంకటేశ్వరబాబు సూచించారు. శుక్రవారం పెద్దవంగర పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొనేలా చైతన్యపర్చాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళా సోషల్ మీడియాలో యువత, రాజకీయవేత్తలు తప్పుడు సమాచారాలను పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. సీఐ ఏ సత్యనారాయణ, ఎస్సై పిల్లల రాజు, ఏఎస్సై కుమార స్వామి, విజయ్‌రాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు

## నేడు చిన్నగూడూరు మండల సభ

చిన్నగూడూరు, అక్టోబర్6: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ పద్మా వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీపీ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సర్వసభ్య సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. దీంతో సంబంధిత అధికారులు ప్రగతి నివేదికలతో శనివారం మధ్యాహ్నం 2గంటలకు హాజరు కావాలన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధుల సకాలంలో పాల్గొనాలని సూచించారు.

# ఎస్సై నరేశ్‌కు యువకుల సన్మానం

కురవి, అక్టోబర్ 6: మండల కేంద్రానికి చెందిన గజ్జెల నరేశ్ ఖమ్మం జిల్లా ముదిగొండలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నాడు. రెండు రోజుల క్రితం కురవికి చెందిన యువకులు పోలీసు ఉద్యోగం సాధించగా, వవారి విజయంలో ఎస్సై నరేశ్ కృషి చేయడంతో కోచ్ సింధూ వర్మతో కలిసి శుక్రవారం ఎస్సై నరేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. మండల కేంద్రానికి పేరు తెచ్చిన యువకులను, వారి ఉన్నతికి కారణమైన ఇనిస్టిట్యూట్ నోడల్ సెంటర్ కోచ్‌లు కర్నం సింధూవర్మ, సంతోష్‌ను ఎస్సై నరేశ్ సత్కరించారు. కార్యక్రమంలో కర్నం నిఖిల్, అఖిల్, పవన్, సందీప్, నాగరాజు పాల్గొన్నారు.



ఎస్సై నరేశ్‌ను సన్మానిస్తున్న యువకులు